ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
ఆదివారం 30-03-2025 పేజీలు : 8



## లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఘనంగా ఉగాది వేడుకలు

2 లో..

# సంక్షేమ పథకాలకు రేషన్‌కార్డు అడ్డంకి




వరంగల్,మార్చి 30: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతీ సంక్షేమ పథకానికి రేషన్ కార్డుతో లింకు పెడుతుండడంతో కార్డులు లేని వారికి శరాఘాతంగా మారింది. తాజాగా రాజీవ్ యువ వికాసం పథకానికి కూడా రేషన్ కార్డుతో లింకు పెట్టింది. దీంతో రేషన్ కార్డులు లేని నిరుద్యోగులు ప్రయోజనాలను కోల్పోవాల్సి వస్తున్నది. రేషన్ కార్డులు ఇప్పుడు ఇస్తాం.. అప్పుడు ఇస్తాం.. అంటూ ఊరిస్తున్న ప్రభుత్వం ఏడాదిన్నర గడుస్తున్నా కార్డులు జారీ చేయకపోవడంతో అనేక మంది ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారు. నిరుద్యోగ యువతీయువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభించారు. ఈ పథకం ద్వారా 50శాతం వరకు బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి యూనిట్‌ను బట్టి 40 నుంచి 80 వేల రూపాయల వరకు సబ్సిడీ ఇవ్వనున్నారు. ఈ పథకానికి సంబంధించిన మార్గ దర్శకాలు సైతం ఇటీవల వెల్లడించారు.

7 లో..

- గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యానికి నోచుకోని అర్హులు
- రాజీవ్ యువ వికాసానికీ రేషన్ కార్డుతో లింకు
- దరఖాస్తు చేసుకోలేకపోతున్న నిరుద్యోగులు



## ఘనంగా టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పాలకుర్తి మార్చి 29( ప్రజా జ్యోతి ): మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో స్థాపించి 43 సంవత్సరాలు గడిచిన సందర్భంగా మండల కేంద్రంలో టిడిపి ఆవిర్భావన్ని పురస్కరించుకొని శనివారం మండల అధ్యక్షులు వెంకన్న ఆధ్వర్యంలో పద్మశ్రీ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మిగతా 7లో...

## గ్రామాలను అభివృద్ధి చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి

5 లో..



# రాజీవ్ యువ వికాస కు చివరి గడువు పొడిగించాలి

## - రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ విజ్ఞప్తి

**పర్వతగిరి, మార్చి 29 (ప్రజాజ్యోతి):**రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ యువ వికాస పథకానికి ఏప్రిల్ 5వ తేదీ చివరి గడువును మరో 15 రోజులు పొడిగించాలని రెవ ల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకానికి యువతీ యువకులు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వము ప్రకటించడంతో దరఖాస్తుదారులు కులము ఆదాయము నివాసము సర్టిఫికెట్ల కోసం మీసేవ కేంద్రాలలో దరఖాస్తులు చేసుకున్న దరఖాస్తుదారులకు మీసేవ కేంద్రాల నిర్వాహకుల నిర్లక్ష్య మూలంగా సకాలంలో సర్టిఫికెట్ లు అందించకుండా కాలయాపన చేయడంతో రాజీవ్ యువ వికాస పథకానికి దరఖాస్తులు చేసుకునే




దరఖాస్తుదారులు ప్రజలు గందరగోళానికి గురవుతున్నారు ప్రభుత్వము పథకాన్ని ప్రకటించినప్పటి నుండి సంబంధించిన సర్టిఫికెట్ల కోసం మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులను మీ సేవ కేంద్రాల లో స్టేషనరీ సరిగా లేకపోవడంతో మీసేవ కేంద్రాల నిర్వహకులు దరఖాస్తు దారులకు సరైన సమాధానం చెప్పకుండా సంబంధిత తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లండి తహసిల్దార్ కార్యాలయం వారు మీసేవ కేంద్రాలకు వెళ్ళండి ఒకరి మీద ఒకరు చెప్పుకుంటూ దరఖాస్తుదారులను ఇటు మీసేవ కేంద్రాల చుట్టూ అటు తాసిల్దార్ కార్యాల చుట్టూ తిప్పుతున్నారు. తప్ప సకాలంలో దరఖాస్తు దారులకు సంబంధించిన సర్టిఫికెట్లు అందించడంలో మీసేవ కేంద్రాల నిర్వహకులు తాసిల్దార్ కార్యాలయం అధికారుల నిర్లక్ష్యమే ఇందుకు ప్రధాన కారణమని అన్నారు. ప్రభుత్వము ఎవరి పేరున మీసేవ కేంద్రం కేటాయించిందో వారే మీసేవ కేంద్రంలో ఆపరేటర్ గా ఉండి ప్రజలకు సంబంధించిన సర్టిఫికెట్లు మీ సేవలో నమోదు చేయవలసి ఉండగా మీసేవ కేంద్రం పై సరైన అవగాహన లేని వారు మీ సేవ కేంద్రాలలో ఆపరేటర్ గా ఉండడం వలన ప్రజలు దరఖాస్తుదారులు అనేకమైన ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇట్టి విషయంపై జోక్యం చేసుకొని మీసేవ కేంద్రాల పై సరైన పర్యవేక్షణ చేసి మీసేవ కేంద్రాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన గుర్తు చేశారు. రాజీవ్ యువ వికాస పథకానికి సంబంధించిన సర్టిఫికెట్లు సకాలంలో అందే అవకాశం లేనందున రాష్ట్ర ప్రభుత్వం మానవీయకోణంతో రాజీవ్ యువ వికాస గడువు పెంచవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

# అమవాస్య రోజు అన్నదానం తృప్తినిస్తుంది: శ్రీ రామదండు108 కమిటీ

**గార్ల, మార్చి 29(ప్రజా జ్యోతి):**గార్ల మండలం లోఅమవాస్య రోజు పేదలకు అన్నదానం చేయడం ఎంతో సంతృప్తినిస్తుందని శ్రీ రామదండు108 కమిటీ సభ్యులు కట్టా రమేష్ అన్నారు. అమవాస్య రోజు పేదలకు అన్నదానం చేయడం ఎంతో సంతృప్తినిస్తుందని అన్నదానం అంటేనే మనతో ఏ బంధం లేని నిరు పేదలను భగవంతునిగా భావించి చేసే మహత్కార్యం ఇదని, అన్నదానం జరిగే చోటకు భగవంతుడు పేదవారి రూపం దాల్చి వస్తాడని పురాణాలు చెపుతాయని ఆయన అన్నారు.గత 9 నెలలుగా ప్రతి అమవాస్య రోజు గార్ల పరిధి లో ఉన్న రామాలయాలలో అన్నదానం నిర్వహిస్తున్నాం అని అన్నారు. శ్రీ రామదండు ఆధ్వర్యంలో పేదలకు చేసే అన్నదానంతో ఎంతో పుణ్యం, ఆత్మసంతృప్తి కలుగుతుందని ఆయన అన్నారు. అన్ని దానాలలో అన్నదానం గొప్పదని,ప్రతి ఒక్కరూ ఇదే స్ఫూర్తితో ఏదో ఒక రూపంలో దానాలను చేయాలని ఆయన సూచించారు.



ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కమల్ కుమార్ అగర్వాల్, కట్టారమేష్,కొదుమూరిరాకేష్, కుసుమూరి పూర్ణచందర్,తాళ్లూరి లక్ష్మీనర్సు,లక్ష్మి శెట్టి శ్రీనివాస్,గుగ్గిలం. శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే 813 ప్రభుత్వ భూమిలో గుడిసెలు

# వేసుకున్న పేదలకు పట్టాలి ఇవ్వాలని డిమాండ్

### జనగాం కుమార్ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు వరంగల్

**నర్సంపేట/ప్రజాజ్యోతి**
:నర్సంపేటతహసిల్దారేరార్యాలయం పాతవద్దనిర్వహించిరిలే దీక్షలు ఐదవ రోజు చేరుకోవడం జరిగింది దీనికిసభాధ్యక్షులుగా అడుగుల విజయ్ మాదిగ వ్యవహరించగా ముఖ్యఅతిథిగా జనగాం కుమార్ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు అందే రవిడీపీడీపీస్ ప్రజాపక్షులు జలగం రమేష్ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూఎన్నికల ముందు పేదలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసి గుడిసె వాసులకు పట్టాలు కాలనీలో కనీస సౌకర్యాలు కల్పించాలి.నర్సంపేట పట్టణంలో నిలువనీడలేని వందలాదిమంది పేదలు ప్రభుత్వ స్థలాలను గుర్తించి నివాసాలు ఏర్పరచుకొని అనేక సంవత్సరాలు గడుస్తున్నా కరెంటు మంచినీళ్లు రోడ్లు డ్రైనేజీ తదితర తదితర సౌకర్యాలు కల్పించకపోవడం అన్యాయం అన్నారు.అండగా నిలవడం ఆందోళన కలిగిస్తుంది అన్నారు. ఇప్పటికైనా తక్షణమే



ప్రభుత్వ భూములు రక్షించి పేదల స్వాధీనంలోనిప్రభుత్వ భూములకు పట్టాలు ఇచ్చి కనీస సౌకర్యాలు కల్పించాలని కోరారు. లేకపోతే పేదలపోరాటాలు రాజకీయాల కతీతంగా ఉధృతం అవ శివారులోగతనాలుగు సంవత్సరాలక్రితం ఏర్పడిన అంబేద్కర్ నగరగరీబస్తికాలనీవాసులకు తక్షణమే ఇంటి నెంబర్లు కేటాయించి కరెంటు వీధిలైట్లు త్రాగునీటి సౌకర్యం రోడ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ దీక్షా ప్రజా దండోరా వ్యవస్థాపకులు అందే రవి మాదిగ నాయకత్వం వహించగాలిదీక్షలో పేదలు జిల్లా కలెక్టర్ శారదాదేవి ఫోటోతోకూడినప్లేకార్డ్స్ ప్రదర్శించడం ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో దీక్షలో కూర్చున్న జన్ను ప్రమీల సమ్మక్క విమల మమత సుధారాణి విజయ సునీత స్వరూప అన్వర్ కత్తి రాములుఉప్పలయ్ సుధాకర్ సతీష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# స్పందించిన పంచాయతీ అధికారులు



**గార్ల, మార్చి 29(ప్రజా జ్యోతి):** మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం పరిధి లోని గార్ల మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని వైకుంఠదామం లో మౌళిక సౌకర్యాలు సరిగా లేకపోవడం తో శుక్రవారం సోషల్ మీడియాలో ట్రోల్ కావడం తో స్పందించిన అధికారులు గార్ల గ్రామ పంచాయతీ సెక్రటరీ అజ్మీరా కిషన్ నాయక్ హుటాహుటిన నీటి సౌకర్యం కలిపించి స్మశాన వాటిక లో ఉన్న ముళ్ళపొదలను పేరుకపోయిన చెత్త ప్లాస్టిక్ వ్యర్థాలను గ్రామపంచాయతీ సిబ్బంది తొలగించారు. కార్యదర్శి కిషన్ నాయక్ మాట్లాడుతూ గతంలో అన్నీ సౌకర్యాలు కల్పించాము కానీ కొంతమంది ఇక్కడ అమర్చిన వస్తువులను ఎత్తుకెళుతున్నారు అని త్వరలో ఈ సమస్యను కూడా పరిష్కరిస్తామని తెలిపారు. మౌళిక సౌకర్యాలు కల్పించినందుకు పలువురు ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు పుర ప్రముఖులు సామాజిక నాయకులు కార్యకర్తలు పంచాయితీ అధికారులకు,పంచాయతీ సిబ్బంది కి కృతజ్ఞతలు తెలిపారు.

# లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో ఘనంగా ఉగాది వేడుకలు



**వరంగల్ సిటీ, మార్చి 29(ప్రజాజ్యోతి):**నగరంలోని రంగశాయిపేటలో గల లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో శనివారం ముందస్తు విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలలో విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు ఉగాది పచ్చడి మరియు భక్షాలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శేర్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు కుల మతాలకు అతీతంగా ప్రతి పండుగ యొక్క విశిష్టతను తెలియజేయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియచేశారు. తెలుగు వారి నూతన సంవత్సరాదిగా ఉగాది పండుగను జరుపుకుంటారు. ఉగాది రోజున షడ్రుచుల సమ్మేళనం అంటే తీపి, వగరు, కారం, పులుపు, చేదు, ఉప్పు అన్ని రుచులను కలిపి ఉగాది పచ్చడిగా సేవిస్తాం. పచ్చడిలో ఉండే షడ్రుచుల వలె మన జీవితంలో కూడా కష్టసుఖాలను మంచి చెడులను సమపాళ్లలో కలిపి కొనసాగించినప్పుడే సార్ధకత లభిస్తుందని అన్నారు. ఈ విధంగా ఉగాది పర్వదిన ప్రత్యేకతను విద్యార్థులందరికీ వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శేర్ల రజిని, ఉపాధ్యాయులు కృష్ణవేణి, సాలేహ, పూర్ణిమ, మానస, సాయి కృష్ణ, తస్లీమా, ప్రవీణ్, ఫర్హాత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ వన్ ర్యాంకర్ ను సన్మానించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి, మార్చి 29, ప్రజాజ్యోతి.**వరంగల్ జిల్లా రాయపర్తి మండలం బంధన్ పల్లి గ్రామంలో శనివారంఇటీవల విడుదల అయిన గ్రూప్ వన్ ఫలితాలలో మంచి ర్యాంక్ సాధించిన ఇల్లందుల రాకేష్ ఇంటికి వెళ్లి శాలువా తో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు జినుగు అనిమీ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రంగు కుమారుగౌడ్, మండల పార్టీ అధ్యక్షులు నరసింహ నాయక్, కార్యదర్శి పూస మధు, సంతోష్ మాజీ ఎంపిటిసి రామచంద్ర నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 09 న "రాంజీ గోండ్" 165 వ వర్ధంతి నీ ఘనంగ నిర్వహించాలి

## తుడుం దెబ్బ మండల అధ్యక్షులు పూనేం సందీప్ కుమార్



**కొత్తగూడ మార్చి 29(ప్రజాజ్యోతి):**కొత్తగూడ : ఆదివాసీ హక్కుల పోరాట సమితి "తుడుం దెబ్బ"మండల కమిటీ సమావేశం కొత్తగూడ గ్రామ పంచాయతీ ఆవరణం లో నిర్వహించడం జరిగింది. తుడు దెబ్బ మండల అధ్యక్షులు పూనేం సందీప్ కుమార్ మాట్లడుతూ ఏప్రిల్ 09 న "రాంజీ గోండ్" 165 వ వర్ధంతి నీ ప్రతి ఆదివాసీ గూడెం లో నిర్వహించలని కార్యక్రమం లో దొర పటేల్, గ్రామస్థులు, యువతీ యువకులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.1857 భారత ప్రథమ స్వాతంత్ర పోరాటంలో తెలంగాణ ప్రాంతం కూడ భాగం అయి%శీ%ది.బ్రిటిష్ నిజం నిరంకుశ పాలనలో అందులో ముఖ్యంగ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ ప్రాంతంగా పోరాడిన గోండు వీరుడు "రాంజీ గోండ్"అంతటి పోరాట వీరుడు గురించి చరిత్ర పుటల్లోకి ఎక్కక పోవడం నేటి సమాజానికి తెలియకపోవడం శోచనయం.మొదటి స్వాతంత్ర సమర యోధుడు గోండ్ పరిపాలనధ్యక్షుడు గొండ్వాన రాజు రాంజీ గోండ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లోని ఆదివాసులు, గోండుల హక్కుల కోసం పోరాడిన వీరుడు. రాంజీ గోండ్ నీ ఎందుకు స్మరించు కోవాలి ?... అనేది నేటి తరానికి తెలియాల్సిన అవసరం ఉన్నది. 1857 తరువాత భారత దేశ స్వాతంత్ర%శీ% కోసం బ్రిటిష్ సామ్రాజ్య వాధులతో పోరాటాలు చేసి బ్రిటిష్ సైన్యానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిర్మల్ గొలుసు కట్టు చెరువు నీళ్ల తాగించి ముప్పు తిప్పలు పెట్టిన దిరుడు "రాంజి".గోండ్ ల స్వయం పాలనా కోసం ఆదివాసీలపైన బ్రిటీషర్ల అత్య చారాలకు వ్యతిరేకంగ ఉద్యమించిన నాయకుడు.రెండు సార్లు ఆ కాలం లోనే అత్యాధునిక ఆయుధాలు కలిగిన బ్రిటిష్ సైన్యాన్ని ఓడించారు. నిర్మల్ లో ఉన్న కొండలు, గుట్టలు, అడవులను ఆసరాగా చేసుకొని రాంజీ బ్రిటిష్ సైన్యాన్ని ఓడించగలిగాడు.రాంజీ గోండ్ తో ముఖ ముఖిగ తలపడి ఒడి%శీ%చడం,అంతం చేయడం సాధ్యం కాదని బ్రిటిష్ వారు భావించి అప్పటి నిర్మల్ కలెక్టర్ తో కలిసి కుట్ర పన్ని రాంజీ తన వెయ్యి మంది అనుచరులతో ప్రస్తుత సాన్ ప్రాంతంలో గోదావరి నది ప్రక్కన నిద్రిస్తున్న సమయంలో ఒక ద్రోహి ఇచ్చిన సమాచారం తో దొంగ చాటున పట్టు కున్నారు. ప్రస్తుత నిర్మల్ లోని ఎల్లపెల్లి, ఖురాన్ పేట్ మధ్యలో గల ప్రాంతంలో మర్రి చెట్టుకు రాంజీ గోండు తో సహా 1000 మందిని ఒక్కో ఊడకు ఒక్కొక్కరిని ఉరి తీశారు. నాటి నుండి ఆ చెట్టును వెయ్యి ఊడల మర్రి అని పిలిచేవారు. ఇంతటి చరిత్ర కలిగిన రాంజీ గోండ్ చరిత్రను చరిత్ర పుట్టలోకి ఎక్కకపోవడం నేటి తరానికి తెలియకపోవడం శోచనీయం.గోండ్ లు ఆదివాసులు కొన్ని వందల సంవత్సరాల నుండి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా (1240-1750) పరిపాలన చేశారు.ఈరోజు ప్రస్తుత ప్రభుత్వాల ఆదివాసులు అడవులలో అక్రమంగా చొచ్చుకొని వచ్చారని చెబుతూ వారినీ వ్యవసాయ భూముల నుంచి,నివాస ప్రాంతం నుంచి తరిమెస్తున్నారు.వాస్తవంగా ఈరోజు అడవులు భూములు ఆదివాసులావే.వందల ఏళ్ళ కిందటే ఇక్కడి ఆదివాసీ బిడ్డలకు పోరాట పాఠాలు నేర్పిన వీరుడు"రాంజీ గోండ్". 1857 లో ఉత్తర భారత దేశం లో ప్రారంభమైన ప్రథమ స్వాతంత్ర సంగ్రామాన్ని ఈ నెల మీద నడిపిన గోండ్ వీరుడు "రాంజీ గోండ్"ఈ కార్యక్రమం లో తుడుం దెబ్బ మండల అధ్యక్షులు పూనేం సందీప్ కుమార్, ప్రధాన కార్యదర్శి మల్లెల సారయ్య, తుడుం దెబ్బ మండల కమిటీ సభ్యులు ఈసం వెంకన్న, మ%శీ%కిడి సతీష్, ఎట్టి మధు పాల్గొన్నారు.


# ఉగాదివేళ నవసంకల్పానికి నాంధి పలకాలి




**తొర్రూరు, మార్చి 29 ( ప్రజా జ్యోతి ):**
ఉగాది పర్వదినం సందర్భంగా నవ సంకల్పానికి నాంది పలకాలని బోప్పా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్ అన్నారు.శనివారం డివిజన్ కేంద్రంలోని పాటి మీది ఆలయంలో బ్రాహ్మణ అఫీషియల్స్ ప్రొఫెషనల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉగాది పంచాంగాన్ని బ్రాహ్మణ ప్రతినిధులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ విశ్వా వసు నామ సంవత్సరం ప్రజలకు సుఖసంతోషాలను కలిగిస్తుందని తెలిపారు. ఉగాది లో ముఖ్యమైనది షడ్రుచుల సమ్మేళనం అని, జీవితంలో ఎదురయ్యే సుఖదుఃఖాలను ఒకే విధంగా స్వీకరించాలని విషయాన్ని ఈ పండుగ తెలియజేస్తుందన్నారు. ఉగాది నాటి ఆచారాల్లో పంచాంగ శ్రవణం ముఖ్యమైనదని, సంవత్సరంలో జరగబోయే శుభాశు భాలు, లాభనష్టాలు, ఆదాయ ఫలితాలు, వర్షపాతం, పంటలు, వ్యక్తుల జాతక ఫలితాలు, అనేకానేక విషయాలు పంచాంగం ద్వారా తెలుసుకోవచ్చన్నారు.బ్రాహ్మణ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏటా ఉగాది పంచాంగాన్ని ప్రజల ముందుకు తీసుకు వస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగు నవీన్ శర్మ, తొర్రూరు మండల బ్రాహ్మణ సమితి అధ్యక్షులు ఓలేటి లక్ష్మీణాచార్యులు, పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు కొల్లావజ్జుల రమేష్ శర్మ, వేన్నప్ప మోహన్ శర్మ, వివి శర్మ, అడ్లూరి సోమేశ్వర శర్మ, అలహరి శ్యాంసుందరాచార్యులు, కాటూరి కృష్ణమాచార్యులు, గోవర్ధనం రామాచార్యులు, రేణిగుంట్ల శివశర్మ,, కైంకర్యం క్రాంతికుమార్ ఆచార్యులు, కురికాల శేష, అన్నా వజ్జుల రాంబాబు పాల్గొన్నారు.

# ప్రాణాపాయస్థితిలో ఉన్న పేషంట్‌కి రక్తదానం చేసి మానవత్వం చాటుకున్న వంగూరి రణధీర్

**గార్ల,మార్చి 29(ప్రజా జ్యోతి):**
గార్ల మండలం కు చెందిన రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఆధ్వర్యంలో రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ సోషల్ మీడియా కన్వీనర్ వంగూరి రణధీర్ ఖమ్మం శ్రీ సాయి మారుతి హాస్పిటల్ లో శనివారం పేషెంట్ మంచాల తేజ కు డయాలసిస్ కొరకు రక్త దానం చేసి మానవత్వం చాటుకున్నారు.రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ద్వారా 743వ రక్త దానం కు సహకరించి తన వ్యక్తి గతంగా 12వ సారి %ూ%బ్లడ్ రక్తదానం చేశారు.అదే విధంగా ప్రతి మూడు నెలలకోసారి మానవత్వం దృక్పథంతో మానవత్వం చలించి ప్రాణప్రాయ స్థితిలో ఉన్న పేషంట్ కి రక్తదానం చేస్తారు.ఈ సందర్భంగా వారు తెలియజేస్తూ యావత్ తెలంగాణ రాష్ట్రమే కాకుండా ఇతర రాష్ట్రాలకు కూడా ఎక్కడైనా ఎప్పుడైనా మేమున్నామంటూ రక్తదానం చేస్తూ చేపిస్తూ రెడ్ స్టార్ యూత్ ఏర్పాటుచేసిన రెడ్ స్టార్ బ్లడ్ డోనర్స్ క్లబ్ క్లబ్ సభ్యులు ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేస్తున్నారని ఈ రక్త దానం చేయడం వల్ల మనకు అనారోగ్యాలకు బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటామని కొత్తగా రక్త దానం చేసేవాళ్ళు రక్తదానం చేసేటప్పుడు భయభ్రాంతులకు గురికావద్దని రక్తదానం చేయడం వల్ల మన వల్ల పేషంట్ కు ప్రాణం పోసిన వాళ్ళు అవుతాం అని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో రక్తదానం చేసిన సోషల్ మీడియా వంగూరి రణధీర్ కు మరియు క్లబ్ సభ్యులకు కన్వీనర్ చింత కొండలరావు కో-కన్వీనర్ వంగూరి ప్రణయ్ కృష్ణ అభినందనలు తెలియజేశారు.



# శ్రీరామ జయరామ జయ జయ రామ

**టేకుమట్ల మార్చి 29 ప్రజాజ్యోతి న్యూస్ :**మండలంలోని ప్రతి గ్రామంలో ప్రజలు అందరు కలిసినూతన తెలుగు సంవత్సరం(శ్రీ విశ్వావసు నామ సంవత్సరం) ఉగాది పండుగ నుండి వసంత నవరాత్రుల ఉత్సవము అంటే శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవ పూజలు జరుపుకోవాలని విశ్వహిందూ పరిషత్ టేకుమట్ల మండల కమిటీ అన్నారు.శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం లోక కళ్యాణం కోసం జరుపుకొని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆ భగవానుని సంపూర్ణ ఆశీస్సులు పొందిమానవజీవితంలో సుఖసంతోషాలు పొందాలని ప్రతి గ్రామంలోనిభక్తులందరు శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లు తప్పకుండా చేసుకోవాలి. సంవత్సరమునకు ఒకరోజు హిందూ బంధువులందరూ సీతారామ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనే అవకాశాన్ని కల్పించుకోవాలి.ఇదే సనాతన ధర్మం.శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం ఇదివరకుజరుగుతున్న గ్రామాలలో ఉగాది నుండి తొమ్మిది రోజులు ప్రతిరోజు సాయంత్రంభక్తులందరూ కలిసి "శ్రీరామ జయరామ జయజయ రామ"అనే నామాన్ని జపించాలిశ్రీరామ నామం ఎంతో మహిమాన్వితమైనది శక్తివంతమైనదివసంత నవరాత్రులు తొమ్మిది రోజులు గ్రామ గ్రామంలో అందరి హృదయాలలో రామనామం పులకించి పోయేటట్లుగా కార్యక్రమాల్ని ఏర్పాటు చేసుకోవాలి.ప్రతి గ్రామంలోని భక్తులందరూ ఈ ఉత్సవం పై శ్రద్ధ చూపి విజయవంతంగా జరుపుకొని శ్రీ సీతారామచంద్ర భగవానుని సంపూర్ణ ఆశీస్సులు పొందాలని కోరుకుంటున్నామని టేకుమట్ల మండల విశ్వహిందూ పరిషత్ కమిటీ సభ్యులు నేరెళ్ల రామకృష్ణ గౌడ్,కదం రాజేశ్వరరావు,దాసరి కుమారస్వామి అన్నారు.



# ఖరీఫ్ రబీ రెండు పంటలకు అనువైన మొక్కజొన్న రకం నూజివీడు సీడ్స్ "టాలెంట్ -8448

**కొత్తగూడ మార్చి 29(ప్రజాజ్యోతి ):**ఖరీఫ్ - రబీ కాలాలకు దిటైనా మొక్కజొన్న విత్తనం "టాలెంట్ -8448 విత్తనమేనని నూజివీడు సీడ్స్ వారి "టాలెంట్ "8448 మొక్క జొన్న వంగడం తోనే రైతులు అధిక లాభాలు పొందుకుంటారని నూజివీడు సీడ్స్ వరంగల్ ఏఎస్ఎం మురళి మోహన్ అన్నారు. శనివారం కొత్తగూడ మండలంలోని బొత్తవాని గూడెం గ్రామంలో కల్తీ సుదర్శన్ అనే రైతు వేసిన నూజివీడు సీడ్స్ వారి నూతన రకం టాలెంట్-8448 మొక్కజొన్న వంగడం పై రైతు క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు క్షేత్ర ప్రదర్శనకు విచ్చేసిన వరంగల్ ఎ.ఎస్. ఎం. మురళీమోహన్ మాట్లాడుతూ నూజివీడు సీడ్స్ వారి టాలెంట్- 8448 అనే నూతన మొక్కజొన్న వంగడంతోనే రైతులు అధిక లాభాలు పొందుతారని. ఈ రకం మొక్కజొన్న ఖరీఫ్, రబీ లో కూడా సాగు చేయవచ్చుని అని ఎటువంటి ప్రతికూల పరిస్థితుల్లోనైనా తట్టుకొని నిలబడుతుందని తెలిపారు. ఈ కంకి గింజలు ఎరుపు రంగును కలిగి ఉంటాయని అన్నారు. అదేవిధంగా కంకి కండి చివరి వరకు అధిక గింజలను కలిగి ఉంటుందని, ఈ యొక్క విత్తన రకమును రైతులంతా కూడా సాగు చేయవచ్చునని, నూజివీడు సీడ్స్ వారి టాలెంట్ మొక్కజొన్న విత్తనంతో రైతులు తక్కువ



పెట్టుబడితో ఎక్కువ రాబడిని పొందుకుంటారని, ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా రైతు క్షేత్ర ప్రదర్శన విచ్చేసిన రైతులు టాలెంట్- 8448 విత్తనం పట్ల,ఆసక్తి కనపర్చారు.పొడవాటి లావైనా కంకి, కంకి కంద చివరి వరకు గింజలు,ఎరుపు రంగు తో కూడిన గింజలు, గింజలు అధిక వరుసలు ఉండడంతో దీంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. రానున్న ఖరీఫ్ లో యొక్క టాలెంట్ -8448 విత్తన రకాన్ని కచ్చితంగా సాగు చేస్తామని ఈ సందర్భంగా రైతులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడ ఎండిఓ ఎస్. క్రాంతి కుమార్, నర్సంపేట ఎండిఓ, ఫరీద్ పాషా వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# విశ్వా వాసు నామ సంవత్సర త్రైత సిద్ధాంత తెలుగు యుగాది 47 వ సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ..

### ఆవిష్కరించిన కస్తూర్బా గాంధీ స్పెషల్ ఆఫీసర్ అనితా దేవి.

**ఎల్కతుర్తి మార్చి 29 (ప్రజా జ్యోతి):**ఎల్కతుర్తి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో త్రిమత ఏకైక గురువు ఆధ్యాత్మిక సామ్రాజ్య చక్రవర్తి శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల దివ్య ఆశీస్సులతో శనివారం రోజున త్రైత సిద్ధాంత ప్రబోధ సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక ఎల్కతుర్తి కమిటీ ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత తెలుగు యుగాది క్యాలెండర్ త్రైత శకం (47) లను ఎస్ ఓ అనిత దేవి కస్తూర్బా గాంధీ విద్యాలయంలో క్యాలెండర్లను ఆవిష్కరించారు. అనంతరం కమిటీ అధ్యక్షులు సిద్ధాంతి మాట్లాడుతూ. ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామివారు రచించిన ఈ జ్ఞాన తెలుగు కాలసూచికలో ఎన్నో భగవద్గీత వచనాలను జోడించి ప్రతి ఒక్కరికి సరళమైన భాషలో అర్థమయ్యే విధానంగా రూపొందించడం జరిగిందని అన్నారు. ఈ కాలసూచికలో ఇంకా చాలా విశేషాల్లో భాగంగా దేవాలయ సాంప్రదాయాల్లో ఆత్మజ్ఞానం. తెలుగు పండుగల విశిష్టత తెలుగు నెలల విశిష్టత త్రైత సిద్ధాంత భగవద్గీత శ్లోకముల సారముతో పాటు ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు ఉన్న భగవద్గీత యొక్క సారాంశం ఇందులో పొందుపరచి స్వామి వారు రచించడం జరిగిందన్నారు. తెలుగు నెలలు అనుసరించుటకు వీలుగా తెలుగు తిథులలో ఆంగ్ల తేదీల ను పొందుపరచి



తయారుచేసినటువంటి గొప్ప కాల సూచికలను అందించడం ప్రజలందరూ అహర్నించదగ్గ విశేషం అన్నారు. త్రైత సిద్ధాంత ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి, ప్రజా జ్యోతి రిపోర్టర్ శ్రీరామోజు సతీష్ చారి, టీజీ 24 టీవీ ఛానల్ రిపోర్టర్ నల్ల రాజి రెడ్డి, దిశా రిపోర్టర్ హరీష్, కస్తూర్బా గాంధీ ఎస్ ఓ స్పెషల్ ఆఫీసర్ అనితా దేవి ,స్టాఫ్ అనురాధ, తెలుగు టీచర్ విజయ, ఫిజిక్స్ టీచర్ కల్పన, సోషల్ టీచర్ వనమాల, కంప్యూటర్ టీచర్ ఆర్ పద్మ, తెలుగు ఆర్టిస్ట్ టీచర్ జ్యోతి, అకౌంటెంట్ టీచర్ సునీత, తదితరులు పాల్గొన్నారు.

# ధూప దీప నైవేద్య సంఘం అర్చకుల పంచాంగల ఆవిష్కరణ..

### ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీడీవో ఎన్. విజయ్ కుమార్..

**ఎల్కతుర్తి మార్చి 29 (ప్రజాజ్యోతి):** ఎల్కతుర్తి మండలం వల్లభాపూర్ గ్రామంలో శ్రీ పశు పతినాథ్ స్వామి దేవాలయ ఆలయ అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా హాజరైన ఎల్కతుర్తి మండల ఎంపీడీవో ఎన్. విజయ్ కుమార్ కు పూర్ణకుంభంతో పూజా కార్యక్రమం నిర్వహించి వేద పండితుల మధ్య ఘనంగా స్వాగతం పలికారు. ధూప దీప నైవేద్య సంఘం పంచాంగాన్ని ఆవిష్కరించారాని సదానిరంజన్ సిద్ధాంతి హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి ఎల్కతుర్తి మండల అధ్యక్షులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అధ్యక్షులు సిద్ధాంతి గణేష్, కార్యదర్శి ఆరుట్ల మాధవాచార్యులు, కోశాధికారి మల్లన్న మండల అర్చకులు నందనం రవి, మనీ, శ్యాంసుందర్,



రేణుకస్వామి,సంతోష్, శ్రీనివాస్, కోటేశ్వర్, సాంబయ్య, చరణ్, ఆలయ చైర్మన్ భావనఋషి, కోడెం రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

# దామెర గ్రామ యువకులకు కండువా కప్పి భారతీయ జనతా పార్టీలోకి ఆహ్వానం

### మండల పార్టీ అధ్యక్షులు మన్నుర్తి శ్రీకాంత్ యాదవ్..



**ఎల్కతుర్తి మార్చి 29 (ప్రజా జ్యోతి):**ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామయువకులుమండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది.వీరికి కేంద్ర మంత్రివర్యులు కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు శ్రీ బండి సంజయ్ కుమార్ అన్న కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి.రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు లక్ష్మి రెడ్డి, తిరుమల రెడ్డి, ఆడెపు శ్రీ వర్ధన్, పోలు నరేష్, చదిరం రాకేష్, బొక్కలపాటి కుమారస్వామి, మంతుర్తి తిరుపతి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక సంచలనం

### కందుకూరి నరేష్

**ఆత్మకూరు, మార్చి 29 (ప్రజాజ్యోతి):** భారత దేశ చరిత్రలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం ఒక సంచలనం అని ఆపార్టీ వరంగల్ పార్లమెంట్



కార్యదర్శి పరకాల నియోజకవర్గం బాధ్యులు కందుకూరి నరేష్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మతకలహాల తో, నెలకో ముఖ్యమంత్రి ని మారుస్తు పాలన గాలికొదిలేసిన సందర్భం లో పార్టీ స్థాపించిన 9నెలల్లోనే అధికారంలోకి వచ్చిన ఘణత తెలుగుదేశం పార్టీ కే దక్కిందన్నారు. తెలుగుదేశం ఆవిర్భావం ఒక సంచలనం. ప్రగతి - ప్రజాసంక్షేమం కోసం ఉద్భవించిన పార్టీ తెలుగుదేశం. పేదవారి ఆకలి తీర్చేందుకు స్వర్గీయ అన్న నందమూరి తారకరామారావు గారు రెండు రూపాయలకే కిలో బియ్యం అందించారు. సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్ళు అని నినదించారు. వెనుకబడిన, బడుగు బలహీనవర్గాలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఆదుకొని అక్కున చేర్చుకున్న పార్టీ తెలుగుదేశం కొనియాడారు.ఆ పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పరకాల నియోజకవర్గ కేంద్రంలో పరకాల మండలం పార్టీ టౌన్ ప్రెసిడెంట్ చీదురాల రామన్న శంకర్, స్వామి అధ్యక్షతన ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ఆటు పోట్లు సహజమే అని మొక్కవోని దీక్షతో పనిచేసే కార్యకర్తలు ఉన్న పార్టీ తెలుగుదేశం మేనని అన్నారు.రాబోయే రోజుల్లో తెలంగాణ లో సైతం అధికారంలోకి రావడానికి కృషిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ దామెర మండలం నాయకులు, నల్ల రవి, నగేష్,జనార్ధన్ రావు,నడికూడ మండలం నాయుకులు రేగురి వెంకటరెడ్డి, పరకాల టౌన్ మహిళా నాయకురాలు మెహరాజ్ బేగం, అశోక్ యువత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### యువకులు జాబ్ మేళాను

# సద్వినియోగం చేసుకోవాలి

### సీఐ రంజిత్ రావు.

**శాయంపేట మార్చి 29 ప్రజా జ్యోతి:** ఏప్రిల్ నెల 4 న జరిగే జాబ్ మేళాను యువకులుసద్వినియోగం చేసుకోవాలని సీఐ రంజిత్ రావు అన్నారు. ఏప్రిల్ 4న పరకాల లోని లలిత కన్వెన్షన్ హాల్ లో పరకాల శాసన సభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి,మరియు భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు వీరి ఆధ్వర్యంలో జరిగే జాబ్ మేళా ను మండల పరిధిలోని అన్ని గ్రామాల నిరుద్యోగ యువత మీ సర్టిఫికెట్ల తో తప్పకుండా జాబ్ మేళా లో పాల్గొని ఉద్యోగం పొందాలని సీఐ యువకులకు సూచించారు.



# సబ్బండ వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





**రాయపర్తి, మార్చి 29, ప్రజా జ్యోతి.**:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నారు.అన్నదాతల ఆర్థిక అభివృద్ధియే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం.రాయపర్తి మండలం,పెరికేడు గ్రామంలో రెండు కోట్ల 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన విద్యుత్ ఉప కేంద్రాన్ని, శనివారం అధికారులతో కలిసి ప్రారంభించిన పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి. అనంతరంపెరికెడు గ్రామంలో 20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన పల్లె దావఖన ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని అధికారులతో కలిసి ప్రారంభించిన పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు యశస్విని, ఝాన్సీ రెడ్డి .ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు, ప్రజలకు నాణ్యవైన విద్యుత్ అందించడానికి నూతన ఉప కేంద్రాన్ని ప్రారంభిన్నట్లు పేర్కొన్నారు, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ,రైతులకు కరెంటు కోతలు లేకుండా చూస్తుందని, ప్రజలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు అందిస్తుందని తెలిపారు, గత పది సంవత్సరాలలో బీ.ఆర్.ఎస్ ప్రభుత్వం అన్ని వ్యవస్థల్ని సర్వనాశనం చేసిందని, రాష్ట్రం ఇప్పుడు విధ్వంసం నుండి వికాసం వరకు పైన ఇస్తుందని తెలిపారు,కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం అని,గత ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యం అని అన్నారు, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు వెళుతుందని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు, తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాతీ

# గ్రామాలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

## ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి

**రాయపర్తి,మార్చి29, ప్రజా జ్యోతి.**రాయపర్తి మండలంలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శనివారం సుడిగాలి పర్యటన. 10 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు ప్రారం %ఝఎ%గ్రామాలలో భారీగా ప్రజలు ఎదురేగి ఘన స్వాగతం పలికారు.మండలంలోని కేశవాపురం ,కొండూరు, గన్నారం ,పెరుక వేడు ,ఏకే తండా గ్రామాలలో శుక్రవారం పాలకుర్తి ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. రోడ్డు నిర్మాణ పనులు కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు. ఈ సందర్భంగారాయపర్తి మండలం కొండూరు గ్రామంలోని, స్థానిక రైతుల ఆకాంక్షల నెరవేరుస్తూ కొండూరు 2బీ .హెచ్. కె నుండి మైలరం వరకు సుమారు 1 కోటి రూపాయల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న బీటీ రోడ్ నిర్మాణ పనులకు పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి తో కలిసి శంకుస్థాపన





చేసిన పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రేడ్డి .ఎన్నికల హామీల్లో కొండూరు గ్రామస్తులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకుంటూ,బిటి పనులకు శంకుస్థాపన చేసిన సందర్భంగా స్థానిక రైతులు హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డికి మరియు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి గ్రామస్తుల అందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి,అనంతరం ఎంమ్మెల్యే ని శాలువాతో సన్మానించారు. అనంతరంయశస్విని ,ఝాన్సీ రేడ్డి మాట్లాడుతూ పల్లెలను అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి అన్నారు.ప్రభుత్వం ఏర్పడిన స్వల్పకాలంలోనే రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ, చారిత్రాత్మకంగా ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు



**భూపాలపల్లి బ్యూరో మార్చి 29 (ప్రజా జ్యోతి)** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని జామా మసీద్ లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ సోదరులతో కలిసి రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక రంజాన్ మాసం అని రంజాన్ మాసంలో అందరిలో సోదర భావం పెంపొందిస్తుందని ఈ మాసంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని ఆయన అన్నారు. రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు లాంటి కార్యక్రమాలు ప్రజలలో సోదర భావాన్ని పెంపొందిస్తాయని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ సోదరులు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రజలకు హర్యతండా గ్రామ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు..!

### -యువ నాయకులు బోడ హరినాయక్



సంగెం,గీసుగొండ,మార్చి29(ప్రజాజ్యోతి):: కొత్త సంవత్సరంలో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు నెలకొని,ప్రతి ఒక్కరికీ ఆయురారోగ్యాలు కలగాలని తెలుగు సంవత్సరాది అయిన ఉగాది మన సంప్రదాయాలను,సంస్కృతిని ప్రతిబింబించేది మాత్రమే కాకుండా,నూతన ఆశలు,కొత్త లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లే అద్భుతమైన శుభదినం ఉగాది పచ్చడి మాదిరిగా మన జీవితం కూడా చేదు,తీపి,కారం,వగరు,పులుపు,ఉప్పు రుచులతో కూడి ఉంటుందని,సమస్యలను సమర్థంగా ఎదుర్కొంటూ విజయపథంలో ముందుకు సాగాలని కోరుకుంటున్నాను.తెలుగు భాషా గౌరవం,సంస్కృతి పరిరక్షణ,వ్యవసాయ రంగం అభివృద్ధి,విద్యా,ఉద్యోగ,ఉపాధి అవకాశాలు పెరిగి రైతులు,కార్మికులు,నిరుద్యోగ యువతకు కొత్త సంవత్సరంలో మరింత మంచి కలుగాలని కోరుకుంటున్నానని యువ నాయకులూ బోడ హరి నాయక్ తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కాంగ్రెస్ కార్యకర్తకు పరామర్శ

### - కాంగ్రెస్ జిల్లా నాయకులు - ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి




**మరిపెడ,మార్చి29(ప్రజాజ్యోతి)**

మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త జినక రామ్మూర్తి ఖమ్మంలో రోడ్డు ప్రమాదానికి గురికాగా ఆయనకు శనివారం కాళ్లకు శాస్త్ర చికిత్స జరిగింది.ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి,ఆ గ్రామ మాజీ సర్పంచ్ దేవేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, గ్రామస్తులు రామ్మూర్తిని శివ హాస్పిటల్ లో పరామర్శించారు.ధైర్యంగా ఉండాలని కుటుంబానికి భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో జినక జామ్మూర్తి, కృష్ణమూర్తి,పోలేపొంగు ఎల్లయ్య, జినక నాగరాజు,జినక వెంకటయ్య, వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# ఉగాది శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామ స్టాఫ్ రిపోర్టర్ : మార్చి 29 ( ప్రజాజ్యోతి) :** జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జిల్లా ప్రజలకు నూతన సంవత్సరాది ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు వారి పండుగలు ఉగాది పండుగతోనే మొదలవుతాయని శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా జిల్లా ప్రజలందరి జీవితంలో ఉగాది పచ్చడిలా షడ్రుచులు నిండి ఉండాలని, ప్రజలందరూ తమ కుటుంబ సభ్యులతో పండుగను ఆనందంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

# గణపురంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

## తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆర్ పి గణేష్

**గణపురం ప్రజాజ్యోతి మార్చ్ 29**

తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవలో భాగంగా గణపురం మండల కేంద్రంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి పార్టీ జెండా ఆవిష్కరించి పండ్లు పంపిన చేయడం జరిగినది అట్టి కార్యక్రమంలోఅధ్యక్షులు ఆర్ పి గణేష్ మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే నా దేవుళ్ళు నినాదంతో 29 మార్చి 1982 తెలుగుదేశం పార్టీ తెలంగాణ గడ్డపై హైదరాబాదు నడిబొడ్డున ఎన్టీఆర్ స్థాపించారు చైతన్య రథం పై సుడిగాలి పర్యటన చేసి తొమ్మిది నెలల్లో అధికారంలోకి తెచ్చారు. తెలుగుదేశం పార్టీ సంస్కరణల వల్లే తెలంగాణలో స్వేచ్ఛ స్వతంత్రాలు పటేల్ పట్వారి వ్యవస్థ నిర్మూలన తెలంగాణలో బడుగు బలహీన వర్గాలకు స్వేచ్ఛ మండలిక వ్యవస్థ ద్వారా ప్రజల వద్ద పాలన స్థానిక సంస్థలు ఎన్నికలు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు ఎస్సీ ఎస్టీ ముస్లిం మైనార్టీల సంక్షేమనానికి ఎన్నో విన్నిత పథకాలు ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు మహిళా సాధికారతకు కృషి మహిళా ప్రతీకంగా రిజర్వేషన్ కల్పించి రాజకీయంగా సామాజికంగా ప్రోత్సహించారు డ్వాక్రా గ్రూపులు సంఘాలు సాయం సహక కేంద్రాలను ఏర్పాటు చేసి మహిళలకు



ఆర్థికంగా బలపరిచాము పేద ప్రజలకు రేషన్ కార్డులు ఇళ్ల స్థలాలు పెన్షన్ ఆదరణ ముందడుగు చేయుట సంక్షేమ పథకాలన్నీ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ద్వారా వచ్చినవే రెండు రూపాయల కిలో బియ్యం విద్య వైద్యం మరి ఎన్నో సంక్షేమ పతకాలు తెచ్చారు అని తెలిపారు రానున్న రోజుల్లో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని అన్నారు

# రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**రైతుల సౌకర్యార్థమే కామన్ సర్వీస్ సెంటర్ ఏర్పాటు**

**సెంటర్ ద్వారా రైతులుఅన్ని సౌకర్యాలు పొందాలి -భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**గణపురం ప్రజాజ్యోతి మార్చ్ 29**

రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందనిరైతుల సౌకర్యార్థమే కామన్ సర్వీస్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం అంతర్జాతీయ సహకార సంవత్సర వేడుకలు గణపురం సొసైటీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా సొసైటీలో ఏర్పాటుచేసిన సి ఎస్ సి కామన్ సర్వీస్ సెంటర్ ను ఈ సందర్భంగా ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సెంటర్ ద్వారా అన్ని సౌకర్యాలు పొందాలని ఈ 2025 సంవత్సరాల్ని సహకార సంస్థలుగా ప్రకటించడం జరిగిందని ఆయన అన్నారు. సహకార వ్యవస్థ ఇటు ప్రజలు కానీ రైతులని గాని వాళ్ళ జనజీవనానికి భంగం కలగకుండా అభివృద్ధి ఆగిపోకుండా తోడ్పాటు అందించడం వల్ల ఈ సహకార సంస్థల కృషిని 2020 సంవత్సరాన్ని ఐక్యరాజ్యసమితి సహకార సంస్థలు ప్రకటించడం జరిగిందనిసహకార సంఘాలకు గౌడ సహకార సంఘం గాని ఇంకా ఇతర కోపరేటివ్ వ్యవస్థల్లో పరిధిలోకి సహకార సంఘాలకు హెల్ప్ లైన్ ఏర్పాటుచేసి ప్రభుత్వపరంగా అన్ని రకాల సహకారం అందించడం జరిగిందన్నారు 3,000 మంది రైతులు రుణం తీసుకుంటే 29 వందల మంది కి కూడా చేయలేకపోయారని ఇక్కడ సుమారు రెండు కోట్ల 48600 బోనస్ కూడా ఇక్కడ ప్రభుత్వ పరంగా వేయించుకోవడం జరిగిందని. భారత దేశ చరిత్రలో స్వతంత్రం వచ్చిన కాలం నుండి ఈరోజు నియోజకవర్గంలో వర్ష కాలమే 52 వేల ఎకరాలకు నియోజకవర్గంలో వేసంగికి పంటలు



పండించుకునే కార్యక్రమం ఈ నియోజకవర్గంలో తీసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. రైతులకు రుణమాఫీ 29 కోట్ల చేయడమే కాకుండా రైతులు పండించే ధాన్యాన్ని కూడా 500 బోనస్ ఇవ్వడం జరిగిందని కాకతీయులు నిర్మించిన గణప సముద్రం సరస్సు కాల్వలకు శాశ్వతంగా సిమెంట్ లైనింగ్ మంజూరు చేయించి రాబోయే రోజుల్లో రైతులకు అందుబాటులో ఉండే విధంగా చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్ జిల్లా సహకార అధికారి వాల్య నాయక్, అసిస్టెంట్ రిజిస్టర్ రాజు, సీనియర్ ఇన్స్పెక్టర్ శ్రావణ్ రెడ్డి, జిల్లా మేనేజర్ మాధురి, తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ఎంపీడీవో ఎల్ భాస్కర్, సీఈఓం పుట్ట సురేష్ డైరెక్టర్ లు గుర్రం సురేష్ ధరమ్ సోత్రామ్ సింగ్, రామంచ చంద్రయ్య తూర్పునూరి రమేష్, దుగ్యాల సుధాకర్ రావు, నామాల రమేష్ పూజారి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసిన ప్రభుత్వం

**నర్సింహులపేట మార్చి 29 (ప్రజా జ్యోతి)** మండల కేంద్రంలో ని మజిద్ మహబూబియా మసీదులో మండలంలోని ముస్లిం సోదరులందరికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ విందులో ప్రభుత్వం తరఫున మండల తహసిల్దార్ చప్పిడి నాగరాజు, ఎంపీడీవో కిన్నెర యాకయ్య, పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ మాలోతు సురేష్ లు పాల్గొని ముస్లిం సోదరులు సదర్ సబ్ జహురుద్దీన్, నాయబ్ సదర్ ఇసాఖుద్దీన్, ఫేస్ ఇమామ్ నయీమోద్దీన్ లకు ఇఫ్తారు అందించి రోజు విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ జరుపల సుధాకర్ నాయక్, మండల ముస్లిం మైనారిటీ సెల్



అధ్యక్షుడు ఎండి మహబూబ్ ఖాన్, మహమ్మద్ రఫీ, ఖాజా మైనుద్దీన్, మహమ్మద్ జాహూర్, ఇసాఖ్.., ఎస్ కే నయీమ్ పాషా, ఎండి అన్వర్, మున్వర్, ఇమ్రాన్, దస్తగిరి, వివిధ గ్రామాలకు చెందినముస్లిం సోదరులతో పాటు మండల బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దాశరోజు రాజశేఖర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్, మండల యూత్ అధ్యక్షులు పొన్నం శ్రీకాంత్, సీనియర్ నాయకులు ఎలిషాల యాకయ్య, కమటం వెంకన్న, అలువాల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలి


## డాక్టర్ సాయి సుచరిత



**గణపురం ప్రజాజ్యోతి మార్చు 29:** ప్రస్తుత వేసవి సందర్భంగా ప్రతి ఒక్కరూ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ సాయి సుచరిత అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి ఆశ వర్కర్లు సిబ్బంది కి సికిల్ సెల్ వ్యాధి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి సుచరిత మాట్లాడుతూ ఎండ తీవ్రత పెరుగుతుందని ఎండలో తిరుగడం ఆరోగ్యానికి మంచిది కాదని తప్పనిసరిగా వెళ్ళాల్సి వస్తే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాజేశ్వరి సిబ్బంది, ఆశ వర్కర్ లు పాల్గొన్నారు.

# కొండాపూర్ ఉమ్మడి గ్రామపంచాయతీలో

**ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన రైతులు**



**గణపురం ప్రజాజ్యోతి మర్చి 29**

గణపురం మండలం లోని కొండాపూర్ ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలో గణపురం సహకార సంఘం ఆధ్వర్యంలో రైతుల అవసరాల దృష్ట్యా గోదాం నిర్మించాలని శనివారం గణపురం మండల కేంద్రానికి వచ్చిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు పలువురు రైతులు వినతిపత్రం అందజేశారు. రైతుల వినిధికి స్పందించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రభుత్వ భూమిని గుర్తించాలని తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి రామేశ్వరరావు మాజీ పిఏసిఎస్ వైస్ చైర్మన్ కందుకూరి బ్రహ్మచారి మాజీ నీటి సంఘం డైరెక్టర్ గొట్టేముక్కుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# అమావాస్య పర్వదినం సందర్భంగా గ్రామ దేవతలకు పూజలు



**గణపురం ప్రజాజ్యోతి మార్చ్ 29** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతినెల గ్రామదేవతలకు నిర్వహించే పూజా కార్యక్రమాల్లో భాగంగా గ్రామ దేవతలకు పంచామృతాలతో అభిషేకం పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నిర్వహించారు.

# కాళేశ్వరం మాజీ సర్పంచ్ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



భూపాలపల్లి బ్యూరో మార్చి 29 (ప్రజాజ్యోతి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కాళేశ్వరంలోని మసీదులో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ధర్మకర్త కొండ్ర యోగేష్, మేకల సురేష్, ముల్కల రాజిరెడ్డి, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ముస్లిం సోదరి సోదరమణులుకు రంజాన్ శు భాకాంక్షలు తెలిపారు.

# మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి



పాలకుర్తి మార్చి 29( ప్రజా జ్యోతి): మండలంలో ని, దర్దేపల్లి, గ్రామ మాజీ ఎంపీపీ సిద్ధం చిన్న రాజయ్య భార్య మాజీ ఎంపీటీసీ సిద్ధం యుగంధర్ తల్లి సిద్ధం కౌసల్య, తీగారం, బిఆర్ఎస్ సీనియర్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన చెన్నూరు సత్తయ్య, తిరుమలగిరి, పెద్ద తండ గ్రామ ధారావత్ రమేష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను శనివారం మాజీ ఎమ్మెల్యే ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం దయాకర్ రావు మాట్లాడుతూ పుట్టిన ప్రతి వ్యక్తి మరణించక తప్పదని వారి కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్, మాచర్ల ఎల్లయ్య, మండల గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన గిరిజనులు

**ముఖ్యమంత్రి , ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం**



నర్సింహులపేట మార్చి 29 (ప్రజా జ్యోతి):తెలంగాణ ప్రభుత్వం గోర్ గోలి భాషను భారత రాజ్యాంగంలోని ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చినందుకు నర్సింహులపేట మండలంలో ని అంబేద్కర్ సెంటర్ లో శనివారం ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు ద్వస నాయక్ అధ్యక్షతన గిరిజనులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ ల చిత్రపటాలకి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరోజు రాజశేఖర్, గ్రామ పార్టీ అధ్యక్షులు కడుదుల రామకృష్ణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పొన్నం శ్రీకాంత్, చిర్ర సతీష్, రేఖ అనిల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రం అప్పుల్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నాం

## గత ప్రభుత్వం నీతులు చెప్పింది కానీ చేసింది ఏంలేదు

**-ఇందిరమ్మ ఇళ్లు రాలేదని టెన్షన్ పడొద్దు..**

**అందరికీ ఇందిరమ్మ ఇల్లు వస్తాయి...**

**ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపనలో మాట్లాడిన ఎమ్మెల్యే యశస్విని...**



కొడకండ్ల రూరల్, మార్చి 29 (ప్రజాజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం ఎంత అప్పుల్లో ఉన్న చెప్పిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని చెప్పి ఇచ్చిన మాట ప్రకారం ఇస్తున్నామని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎంపిక చేసిన పైలెట్ ప్రాజెక్టులో భాగంగా శుక్రవారం మండలంలోని నీలిబండ తండా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజలో ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హాజరై శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే గ్రామానికి రాగానే మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బైక్ ర్యాలీగా బయలుదేరి నీలిబండ తండాకు చేరుకునంతరం ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి కి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. శంకుస్థాపన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో మొదటి విడతల్లో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యాయని అన్నారు. గత ప్రభుత్వ నాయకులు డబుల్ బెడ్రూమ్ లు ఇచ్చినట్లే అల్లుడు వస్తే ఎక్కడ పడుకుంటారు, కూతురు వస్తే ఎక్కడుంటుంది అని నీతులు చెప్పినారే కానీ చేసింది ఏమీ లేదని ప్రజలకు వివరించారు. ఈ పార్టీలు ఆ పార్టీలు అని తేడా లేకుండా అన్ని పార్టీలకు సమన్వయం చేసుకొని ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు .కాంగ్రెస్ పార్టీ మొహం చూసి బొట్టు పెట్టే రకం కాదన్నారు. అలాగే రాజీవ్ యువ వికాస పథకం ద్వారా చదువుకున్న యువతకు, చదువుకొని వారికి కూడా ప్రభుత్వం లోను ఇస్తుందని వాటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముందు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం మరెన్నో పథకాలు తోపాటు రైతులను కాపాడుకునే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి అడుగులు వేస్తున్నారు. మొదటి విడతల్లో ఇందిరమ్మ ఇళ్లు రాలేదని ప్రజలు టెన్షన్ పడాల్సిన అవసరం లేదని అందరికీ ఇండ్లు ఇచ్చే బాధ్యత నాదేనని ప్రజలకు హామీ ఇచ్చారు .అలాగే వచ్చే స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో మనం బలపర్చిన అభ్యర్థికి ఓటు వేసి గెలిపించుకోవాలని అన్నారు.వేరే పార్టీకి అభ్యర్థికి గెలిపించుకుంటే మన గ్రామ అభివృద్ధి ఆగిపోతుందని గ్రామానికి వచ్చే నిధులు కానీ, అభివృద్ధి పనులు ఆగిపోతాయని కాబట్టి మన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కొడకండ్ల మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్, దేవరుప్పుల మండల పార్టీ అధ్యక్షుడు శ్రీరాములు,అందె యాకయ్య, అధికారులు స్థానిక ఎమ్మార్వో చంద్ర మోహన్, ఎంపీడీవో శేషాద్రి , వివిధ గ్రామాల మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తిలోటిడిపి 43 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు



పాలకుర్తి మార్చి 29( ప్రజా జ్యోతి ): మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో స్థాపించి 43 సంవత్సరాలు గడిచిన సందర్భంగా మండల కేంద్రంలో టిడిపి ఆవిర్భావన్ని పురస్కరించుకొని శనివారం మండల అధ్యక్షులు వెంకన్న ఆధ్వర్యంలో పద్మశ్రీ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మండల టిడిపి కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వెంకన్న పాల్గొని మాట్లాడుతూ1982 వ సంవత్సరం లో స్వర్గీయ నందమూరి తారక రామారావు బడుగు బలహీనవర్గాల అభివృద్ధే ధ్యేయంగా పార్టీని ఏర్పాటు చేయడం జరిగిందని, తెలుగు ప్రజలు సమస్యల ఇబ్బందులను గమనించి బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం టిడిపి పార్టీని స్థాపించడం జరిగిందని తెలిపారు. 9 నెలల లో పార్టీని స్థాపించి ప్రజలను చైతన్యపరిచిన మహా నాయకుడని,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రి ని ప్రజలు ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. ప్రజల కోసం ప్రాణ%ఎ%త్యాగం చేసిన ఎన్టీఆర్ ప్రజల హృదయాల్లో నిలిచిన మహా నాయకుడని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు వారి అభివృద్ధి దేంగా పని ఎరాజకీయ చైతన్యం నేర్పిన నందమూరి రామారావు తెలంగాణ ప్రభుత్వం ప్రతి మండల కేంద్రాలలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గణపురం ఎల్లయ్య వరంగల్ పార్లమెంట్ హుడాక్ కమిటీ మెంబర్ పసులాది ఉపేందర్ గజ్జల్లి విమల తెలుగుదేశంపార్టీ మహిళ మండల పార్టీ అధ్యక్షురాలు గుగులోతు రమేష్ తెలుగుదేశంపార్టీ మండల ఉపాధ్యక్షుడు పార్టీ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు

## సంక్షేమ పథకాలకు... మొదటి పేజీ తరువాయి

ఏడాదిన్నర క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు రేషన్ కార్డుతో ముడి పెట్టడం కార్డులు లేని వారికి శాపంగా మారింది. గత ప్రభుత్వ హయాంలో చివరగా 2021లో కొంత మందికి మాత్రమే రేషన్ కార్డులను జారీ చేశారు. ఏడాదిన్నర క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే రేషన్ కార్డులను జారీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిర్వహించిన ప్రజాపాలన, గ్రామ, పట్టణ సభల్లో గ్యారెంటీ పథకాల కోసం దరఖాస్తులు స్వీకరించిన ప్రభుత్వం రేషన్ కార్డులు లేని వారి నుంచి సైతం దరఖాస్తులు తీసుకున్నారు. కానీ ఇప్పటి వరకు కార్డులను జారీ చేయలేదు. ఈ ఏడాది జనవరి 26న పైలట్ ప్రాజెక్టులో మండలానికి ఒక్క గ్రామాన్ని ఎంపిక చేసి కార్డులను జారీ చేసింది. గ్రామ, పట్టణ సభల్లో కొత్తగా మరిన్ని దరఖాస్తులు స్వీకరించారు. మీ సేవా కేంద్రాల ద్వారా కూడా దరఖాస్తులు తీసుకుంటున్నారు. కానీ కొత్తకార్డులను జారీ చేయడంలో ప్రభుత్వం తీవ్రఅలసత్వాన్ని ప్రదర్శిస్తున్నదని నిరుద్యోగులు వాపోతున్నారు. ఇప్పుడు..అప్పుడు అంటూ ప్రభుత్వ పెద్దలు ఊదర గొడుతున్నారే గానీ కార్డులు మాత్రం ఇవ్వడంలేదని ఆయా సంక్షేమ పథకాలను అందుకోలేకపోతున్నారని ఆవేదన చెందుతున్నారు.